క్లుప్తంగా

మృతుల కుటుంబాలకు వైఎస్సార్ సీపీ నేత పరామర్శ


రాంబాబుకు నివాళులర్పిస్తున్న సుబ్బారెడ్డి

తాళ్లూరు: మండలంలోని మాధవరం గ్రామానికి చెందిన మాజీ వైస్ ప్రెసిడెంట్ రూబెన్స్ కుమారుడు పాలెపోగు రాంబాబు (30) విద్యుదాఘాతంతో మరణించాడు. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు. పార్టీ కార్యకర్త పెరుగు తిరుతమ్మ అనారోగ్యంతో మరణించింది. విషయం తెలుసుకున్న వైఎస్సార్ సీపీ రాష్ట్ర మాజీ సంయుక్త కార్యదర్శి ఐవీ సుబ్బారెడ్డి మృతుల కుటుంబాలను గురువారం పరామర్శించారు. ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. ఆయనతో పాటు మండల వివర్స్ వింగ్ అధ్యక్షుడు నారాయణ శెట్టియ్య ఉన్నారు.

విద్యార్థులకు సులభ పద్ధతిలో బోధించాలి


కిట్లు పంపిణీ చేస్తున్న ఎంఈవో ఇందిర

పుల్లలచెరువు: గణితం, సైన్స్ సబ్జెక్టులను ఉపాధ్యాయులు సులభ పద్ధతిలో బోధించాలని ఎంఈవో ఇందిర అన్నారు. శుక్రవారం స్థానిక ఎంఈవో కార్యాలయంలో యూపీ, జెడ్పీ పాఠశాలలకు గణితం, సైన్స్ కిట్లను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ కిట్లు ఉపయోగించుకుని వాటిలో నమూనాలు విద్యార్థులకు చూపి అర్థమయ్యే సులభ పద్ధతిలో బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు.

యర్రగొండపాలెం: మండలంలోని ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు గురువారం గణిత, సైన్స్ కిట్లను ఎంఈవోలు పి.ఆంజనేయులు, మల్లూ నాయక్‌లు పంపిణీ చేశారు. ఈ కిట్లలో స్ప్రింగ్ బ్యాలెన్స్, లేబొరేటరీ స్టాండ్, బైమెటాలిక్ స్ట్రిప్, అయస్కాంత సూచీ, వివిధ రకాల అయస్కాంతాలు, సూక్ష్మదర్శిని, పెరిస్కోప్, బీకర్‌లు పంపిణీ చేశామని, ఇవి పాఠ్యాంశ బోధనలో ఉపయోగపడతాయని ఎంఈఓలు చెప్పారు.

గుండెపోటుతో ఏఎంసీ అసిస్టెంట్ మృతి


శ్రీనివాసరెడ్డి (ఫైల్)

యర్రగొండపాలెం: స్థానిక చెక్‌పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న ఏఎంసీ అసిస్టెంట్ సైకం శ్రీనివాసరెడ్డి (51) శుక్రవారం గుండెపోటుతో మృతి చెందారు. చెక్‌పోస్ట్‌లో విధులు నిర్వహిస్తున్న సమయంలో ఆయనకు గుండెపోటు వచ్చిందని, వెంటనే వైద్యశాలకు తరలించేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో మృతి చెందారని తోటి ఉద్యోగులు తెలిపారు.

108లో గర్భిణికి సుఖ ప్రసవం


అంబులెన్స్‌లో క్షేమంగా తల్లి, బిడ్డ

దొనకొండ: మండలంలోని పడమటి లక్ష్మీపురానికి చెందిన మేరీ అనే మహిళ పురిటి నొప్పులతో ప్రసవ వేదన పడుతుండటంతో కుటుంబ సభ్యులు శుక్రవారం 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న త్రిపురాంతకం 108 సిబ్బంది ఈఎంటీ ఆదినారాయణ, పైలెట్ శ్రీను మార్కాపురం వైద్యశాలకు తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో ఆమె పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. వెంటనే మార్కాపురం ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లారు. తల్లిదండ్రులు, బంధువులు అంబులెన్స్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

చెత్త సంపద కేంద్రాలను ఉపయోగించుకోవాలి


చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలిస్తున్న పద్మ

తాళ్లూరు: చెత్త సంపద కేంద్రాలను ఉపయోగించుకొని వర్మీ కంపోస్ట్ ఎరువు తయారు చేయాలని డివిజనల్ పంచాయతీ అధికారి ఆర్.పద్మ సూచించారు. శుక్రవారం తూర్పు గంగవరంలోని చెత్త సంపద కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొడి- తడి చెత్తను వేరు చేసి సంపద కేంద్రాలకు తరలించాలన్నారు. పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం ఈస్ట్ గంగవరం గ్రామ సచివాలయం వద్ద జీఎస్టీపై అవగాహన కల్పించారు. ఎంపీడీవో పి.అజిత, డిప్యూటీ ఎంపీడీవో డి.నాగమల్లేశ్వరి పాల్గొన్నారు.


తాళ్లూరు: దుర్గమ్మకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బూచేపల్లి


పుల్లలచెరువు: బతుకమ్మ ఊరేగింపులో భక్తులు


తాళ్లూరు: కోలాటం బృందంతో ఎమ్మెల్యే బూచేపల్లి, వెంకాయమ్మ

వైభవంగా ముగిసిన విజయదశమి నవరాత్రులు


పుల్లలచెరువు: రాజరాజేశ్వరిదేవిగా అమ్మవారు


దొనకొండలో పూజలు చేస్తున్న భక్తులు


కురిచేడు: దుర్గాభవాని, బతుకమ్మల గ్రామోత్సవం


దర్శి: భక్తులతో కిటకిటలాడుతున్న కనకదుర్గమ్మ ఆలయం


పెద్దారవీడు: తిరుమలనాథస్వామికి పూజలు చేస్తున్న భక్తులు


దర్శి: కనకదుర్గమ్మ ఆలయంలో అన్నదానం


చందవరంలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న పెద్దలు

● దుర్గమ్మకు ఎమ్మెల్యే బూచేపల్లి పూజలు

తాళ్లూరు: మండలంలోని పలు గ్రామాల్లో దుర్గమ్మ తల్లి ఉత్సవాలు అంగరంగ వైభంగా జరిగాయి. లక్కవరంలో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గమ్మ తల్లి విగ్రహానికి వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జెడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మలు గురువారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తురకపాలెంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఏర్పాటు చేసిన కోలాటంలో పాల్గొన్నారు. అన్నదానం చేశారు. పార్టీ మండల కన్వీనర్ తూము సుబ్బారెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పోశం మధుసూదన్‌రెడ్డి, రైతు విభాగం అధ్యక్షుడు గువ్వల శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ నన్నం వరలక్ష్మి వెంకటేశ్వర్లు, సొసైటీ మాజీ సభ్యుడు కుమ్మిత జయరామిరెడ్డి, ఎంపీటీసీ రావినూతల కోటేష్, నాయకులు ఐ.బ్రహ్మారెడ్డి, మేడగం వెంకటరామిరెడ్డి, వెంకటేశ్వర్లురెడ్డి, గువ్వల నారాయణరెడ్డి, బొమ్మిరెడ్డి సుబ్బారెడ్డి, బచ్చు సుబ్బారెడ్డి, అన్నపురెడ్డి ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు.

కురిచేడు: విజయదశమి నవరాత్రులు గురువారంతో వైభవంగా ముగిశాయి. దర్శి, యర్రగొండపాలెం నియోజకవర్గాల్లోన్ని అన్ని ఆలయాల్లో పూజలు వైభవంగా నిర్వహించారు. కురిచేడు మండలంలోని అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక శ్రీజ్ఞానప్రసూనాంబదేవికి, శ్రీనివాసనగర్‌లోని శ్రీదుర్గా భవాని అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు. తీర్థప్రసాదాలు, అన్న సంతర్పణలు చేశారు.

పెద్దదోర్నాల: శరన్నవరాత్రుల ముగింపు ఉత్సవాల్లో భాగంగా విజయదశమి రోజు స్థానిక శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో వాసవీమాత అమ్మవారు మహిషాసురమర్ధిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలి రావడంతో ఆలయం కిటకిటలాడింది. అమ్మవారి రథోత్సవం గురువారం రాత్రి వైభవంగా జరిగింది. అమ్మవారి విగ్రహాన్ని పట్టణ పురవీధుల్లో ఊరేగించారు. సాయంత్రం లక్ష్మీనరసింహస్వామి ఆలయ అర్చకుడు కొండవీటి సుదర్శనాచార్యులు ఆధ్వర్యంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో ఉంచి గ్రామోత్సవం నిర్వహించారు. శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ కమిటీ, పోలేరమ్మ దేవస్థానం కమిటీ సభ్యులు భక్తులకు అసౌకర్యం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు.

పుల్లలచెరువు: దేవీనవరాత్రుల సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లోని ఆలయాల్లో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గురువారం చివరి రోజు కావడంతో ఆలయాలకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారు ప్రత్యేక అలంకరణతో శ్రీరాజరాజేశ్వరిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.

చల్లగా వెళ్లిరామ్మా తల్లి..

దసరా నవరాత్రులను పురస్కరించుకుని స్థానిక రామాలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ దేవతను ఏర్పాటు చేశారు. దేవీనవరాత్రులు తొమ్మిది రోజుల నుంచి బతుకమ్మ సంబరాలను స్థానిక మహిళలు ఘనంగా నిర్వహించారు. గురువారం జలధిలో నిమజ్జనం నిర్వహించారు.

పెద్దారవీడు: రాజంపల్లి సమీపంలో వెలసిన శ్రీగొౌద్రాలికొండ (వంధ్యగిరి) తిరుమలనాథస్వామి దేవస్థానంలో శరన్నవరాత్రుల మహోత్సవాల సందర్భంగా గురువారం రాజ్యలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు భవానీప్రసాద్, కృష్ణమూర్తి ఆధ్వర్యంలో శ్రీ రాజ్యలక్ష్మి సమేత శ్రీ గొౌద్రాలికొండ తిరుమలనాథస్వామికి అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి ఎదుట దంపతులు కుంకుమ పూజలు చేశారు. విగ్రహాలను అలంకరించి మేళతాళాలతో ఆలయం ప్రాంగణంలో ఊరేగించారు. ఉభయదాతలుగా ఏర్వ చిన్నికోటిరెడ్డి, ఏర్వ శేషసేనారెడ్డి దంపతులు వ్యవహరించారు. పెద్దారవీడులో అర్చకులు మేడవరం రాఘవేంద్ర ఆధ్వర్యంలో సీతారాములు, లక్ష్మణులు, ఆంజనేయులు స్వాములకు పట్టువస్త్రాలు, ఆభరణాలు ధరించి పూలమాలతో అలంకరించారు.

దర్శి: విజయదశమి పండగను పురస్కరించుకుని దర్శిలో దేవీనవరాత్రి ఉత్సవాలు గురువారంతో ఘనంగా ముగిశాయి. తొమ్మిది రోజులు తొమ్మిది అవతారాల్లో అమ్మవార్లను పూలమాలలతో అందంగా అలంకరించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం చేశారు. రాత్రికి అమ్మవారికి నగరోత్సవం ఘనంగా నిర్వహించారు. కళశాలతో అమ్మవారిని నగర వీధుల్లో ఊరేగించారు.

వైభవంగా బ్రహ్మోత్సవాలు

దొనకొండ: మండలంలోని పల్లెల్లో ప్రజలు గురువారం దసరా పండగ ఘనంగా జరుపుకున్నారు. ఉదయం ఆయుధ పూజలు చేశారు. ఈశ్వరీదేవి శరన్నవ రాత్రుల్లో భాగంగా ఆనంద ఆశ్రమంలో అమ్మవారు వివిధ రూపాల్లో దర్శనమిచ్చారు. అమ్మవారు శాంత స్వరూపిణి రాజ రాజేశ్వరీగా అలంకరణ చేసి పూజలు చేశారు. ఒబ్బాపురం గ్రామానికి చెందిన గంగేద్రం దానియేలు, కవిత దంపతులు అమ్మవారికి చీర సమర్పించారు. పూజారి మణిబాబు శర్మ ప్రసాదాలు పంచి పెట్టారు. భైరవానంద స్వామి అల్పాహారం ఏర్పాటు చేశారు.

విజేతలకు బహుమతులు

చందవరంలో దసరా నవరాత్రులు, అంకాలమ్మ స్వామి ఆశీస్సులతో మేనేజ్‌మెంట్ ఆత్మ, పుష్పరాజు, గాలయ్య ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలకు దసరా పండగ సందర్భంగా గురువారం బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి ఎంపీటీసీ బండారు రాజు, రెండో బహుమతి చిలుకూరి నాగార్జునరెడ్డి, వై.నాగేశ్వరరావు, ఎం.వెంకటయ్య, ఏ.రామయ్యలు అందజేశారు. ఏటా దసరా నవరాత్రుల సందర్భంగా అంకాలమ్మ స్వామి ఆశీస్సులతో క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు.

యర్రగొండపాలెం: స్థానిక భూదేవి శ్రీదేవి సమేత కొప్పుకొండ వెంకటేశ్వరస్వామి ఆలయంలో లక్ష్మీదేవి అమ్మవారు రాజరాజేశ్వరీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. వాసవీమాత ఆలయంలో విశేష పూజలు చేశారు. ఆయా కార్యక్రమాలను నిర్వాహకులు కె.అంత వెంకట సుబ్రహ్మణ్యం, సి.సుబ్రహ్మణ్యం, సి.శ్రీనివాసులు, ఏడుకొండలు, పి.రామచంద్రయ్య, కె.ఆదినారాయణ, ఎస్.శ్రీనివాసులు పర్యవేక్షించారు.

వాడవాడలా గాంధీ జయంతి వేడుకలు


వై.పాలెం: గాంధీకి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


కురిచేడు: గాంధీకి నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ, నాయకులు


పుల్లలచెరువు: గాంధీకి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


దర్శి: పండ్లు, దుప్పట్లు అందుకుంటున్న ఖైదీలు


దర్శి: రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

యర్రగొండపాలెం: గాంధీ జయంతిని గురువారం ఘనంగా జరుపుకున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, పార్టీ మండల అధ్యక్షుడు ఏకుల ముసలారెడ్డి, పట్టణ అధ్యక్షుడు కందూరి కాశీవిశ్వనాథ్, ఆదిత్య విద్యాసంస్థల అధినేత సూరె రమేష్, జిల్లా ఎస్టీ విభాగం అధ్యక్షుడు పి.రాములు నాయక్, వివిధ విభాగాల నాయకులు కొప్పర్తి చిన్న ఓబులరెడ్డి, వై.వెంకటేశ్వరరెడ్డి, ఎస్.వెంకటరెడ్డి, కె.సత్యనారాయణ చౌదరి, పబ్బిశెట్టి శ్రీనివాసులు, దోగిపర్తి సంతోష్ కుమార్, గోళ్ల కృష్ణారావు, ఒంగోలు సుబ్బారెడ్డి, షేక్ కాశింపీరా, షేక్ మహ్మద్ కాశిం, షేక్ కాశింవలి, షేక్ ఉస్మాన్, గుర్రం కృష్ణమూర్తి, సూరె వెంకటస్వామి, కందకట్ల వెంకటనారాయణ, యక్కలి రాంబాబు, తూమాటి రాంబాబు పాల్గొన్నారు.

దర్శి: లయన్స్ క్లబ్ ఆఫ్ దర్శి టౌన్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. సత్రాల బడి వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి, వైఎస్సార్ సెంటర్‌లో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు బ్రెడ్‌లు, పండ్లు పంపిణీ చేశారు. జీఎల్‌టీ కో ఆర్డినేటర్ మానం రామాంజనేయులు, జీఎంటీ కోఆర్డినేటర్ కల్లూరి విద్యాసాగర్‌రెడ్డి, జోన్ చైర్మన్ కోట హనుమంతురావు, క్లబ్ ప్రెసిడెంట్ ఆవులూరి సుబ్బారెడ్డి, సెక్రటరీ ఇన్నమూరి రాము, ట్రెజరర్ కొత్తమాసు సాయి కుమార్, క్లబ్ సభ్యులు గన్నమనేని శ్రీనివాసరావు, బూదాటి ఆంజనేయులు, పాపిశెట్టి సత్యనారాయణ, అప్పికట్ల ఆదినారాయణాచారి, బొల్లినేని ఈశ్వర్, మునగా శ్రీనివాసరావు, షేక్ ఖాసిం, పరిటాల సురేష్, గొర్రె నాగేశ్వరావు, సూరే కిరణ్ పాల్గొన్నారు.

దొనకొండ: స్థానిక ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు కాళ్ల హనుమంతు ఆధ్వర్యంలో గురువారం జాతిపిత గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు. స్థానిక రైల్వేస్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలతో అలంకరించారు. అల్పాహారం ఏర్పాటు చేశారు. బచ్చు చలపతిరావు, అచ్చుత శంకరరావు, మాడిశెట్టి సురేష్‌బాబు, సూరె మోహన్‌రావు, గోనుగుంట్ల కుసుమ హరినాథరావు, ఆలంపల్లి పిచ్చయ్య, మాడిశెట్టి నారాయణ పాల్గొన్నారు.

మానవత సంస్థ ఆధ్వర్యంలో..

గాంధీ చూపిన అహింస, సత్య మార్గాలే మనందరం ఆదర్శంగా తీసుకోవాలని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ దేవతి వరప్రసాద్‌రావు అన్నారు. దర్శి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గాంధీ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సబ్ జైలులో గురువారం ఘనంగా నిర్వహించారు. ఖైదీలకు పండ్లు, దుప్పట్లు అందజేశారు. ఎంపీడీఓ కార్యాలయంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. జైలు సూపరింటెండెంట్ కోటేశ్వరరావు, న్యాయవాది మనోహరమ్మ, సంస్థ ప్రతినిధులు జనార్దన్ రెడ్డి, వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి, బసవయ్య, వేణు, ఖాదర్ మస్తాన్, రోశారావు, మోషే పాల్గొన్నారు.

కురిచేడు: గాంధీ జయంతిని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ సెంటరులోని ఆయన విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. జెడ్పీటీసీ నుసుం వెంకటనాగిరెడ్డి, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షుడు పి.సాంబశివరావు, పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఊట్ల వెంకటేశ్వర్లు, పోతిరెడ్డి నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శులు సారెడ్డి నాగిరెడ్డి, అంకే గోపాలకృష్ణ, మండల వాణిజ్య విభాగం అధ్యక్షుడు కొత్తమాసు సుబ్రహ్మణ్యం, సోషల్ మీడియా కన్వీనరు కోలా సంతోష్‌కుమార్, నాయకులు గుంటక నాసరరెడ్డి, కొలూరి నర్సింహులు, పత్తి సుబ్బయ్య, నరసింహులు, గుర్నాథం పాల్గొన్నారు.

పుల్లలచెరువు: గాంధీ అడుగుజాడల్లో నడుద్దామని మండల ఉపాధ్యక్షుడు ఎల్.రాములు, వైఎస్సార్ సీపీ మండల పార్టీ కన్వీనర్ డి.వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం గాంధీ జయంతిని స్థానిక గాంధీ కళాక్షేత్రం కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్పంచ్ వెంకటరెడ్డి, వ్యాపార వాణిజ్య విభాగం జిల్లా కార్యదర్శి కె.రాముదాసు, నాయకులు కోటిరెడ్డి, పుల్లారెడ్డి, కాశయ్య, కోటయ్య, ఖాశింవలి, బాజీ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బూచేపల్లి ఆర్థిక సాయం

దొనకొండ: మండలంలోని మల్లంపేట గ్రామానికి చెందిన మనమాల చిన్న బ్రహ్మయ్య ఇరవై రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయాన్ని గ్రామ వైఎస్సార్ సీపీ నాయకుడు కాలూరి రమణయ్య ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డికి తెలియజేశారు. బూచేపల్లి పంపించిన రూ.10 వేల నగదును బ్రహ్మయ్య భార్య చెన్నమ్మకు శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు ముడమంచు చిన్నయల్లయ్య, ఉపాధ్యక్షుడు చింతకుంట్ల చిన్న వెంకటయ్య, గ్రామ ఉప సర్పంచ్ చింతకుంట్ల నాగార్జున, గుమ్మా ఆదినారాయణ, యరగొర్ల బాలకృష్ణ, ఐనోలు నాగేశ్వరరావు, దూదేకుల ఇస్మాయేల్, ముడమంచు చిన్న మునలయ్య, బత్తుల శ్రీను, చింతకుంట్ల విజయ్, శేఖర్, రాజేష్, స్వామిదాస్, రమేష్, ఎం.చిన్న చెన్నయ్య, బాల చెన్నయ్య, మెండెం దానం పాల్గొన్నారు.

బెల్ట్ షాపుల్లో మద్యం స్వాధీనం


వివరాలు వెల్లడిస్తున్న ఎక్సైజ్ సీఐ శ్రీనివాసరావు


దర్శి: గాంధీ జయంతి రోజు దర్శి, ముండ్లమూరు మండలాల్లో మద్యం విక్రయిస్తున్న బెల్ట్ షాపులపై ఎక్సైజ్ పోలీసులు దాడులు చేశారు. సీఐ శ్రీనివాసరావు కథనం ప్రకారం.. ముండ్లమూరు మండలం శ్రీనివాసనగర్ బెల్ట్‌షాపులో 12 మద్యం సీసాలు, దర్శి పట్టణంలోని బెల్ట్ షాపులో 14 బీరు సీసాలు స్వాధీనం చేసుకున్నారు. 11 నెలల్లో ఇప్పటి వరకు 117 బెల్ట్ షాపులపై కేసులు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

క్రీడాకారులకు జెర్సీల వితరణ


జెర్సీలు ధరించిన క్రీడాకారులు

తాళ్లూరు: మండలంలోని తూర్పుగంగవరం గీతాంజలి హైస్కూల్లో నాలుగు రోజులుగా అండర్-14 కేటగిరిలో సాఫ్ట్‌బాల్ కోచింగ్ క్యాంప్ నిర్వహించారు. వైజాగ్‌లో 4,5,6 తేదీల్లో రాష్ట్ర స్థాయి పోటీలకు వెళ్లనున్న బాలబాలికలకు శుక్రవారం పాఠశాల ప్రిన్సిపాల్ యత్తం శ్రీనివాసరెడ్డి జెర్సీలు బహూకరించారు. కోచ్‌లు పి.మణికంఠ, అశోక్, పీడీ ప్రేమ్‌చంద్ పాల్గొన్నారు.

సూపర్ జీఎస్టీపై అవగాహన


ర్యాలీ చేస్తున్న అధికారులు, రైతులు

కురిచేడు: సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్‌లో భాగంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల వ్యవసాయాధికారి కార్యాలయం నుంచి స్థానిక బస్టాండ్ సెంటర్ వరకు శుక్రవారం సాయంత్రం రైతులు ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. వ్యవసాయాధికారి సంపత్‌కుమార్ మాట్లాడుతూ వ్యవసాయంలో ఉపయోగించే ట్రాక్టర్లు, బిందు సేద్య పరికరాలు, ఇతర యంత్రాలపై పన్నును 5 శాతం తగ్గించడం ద్వారా వ్యవసాయ పెట్టుబడి ఖర్చులు గణనీయంగా తగ్గుతాయని పేర్కొన్నారు. తక్కువ పన్నుల కారణంగా ఆధునిక సాంకేతికతను రైతులకు అత్యంత చేరువ చేసేందుకు దోహదపడుతుందన్నారు. తహసీల్దార్ రజనీకుమారి, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేద్దాం

దొనకొండ: ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలను ఐక్యం చేస్తున్నట్లు మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా జాన్‌పాల్ పిలుపునిచ్చారు. స్థానిక చాయ్ దునియా హోటల్లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అంబేడ్కర్ ఆశయాలను గ్రామాలకు తీసుకెళ్లి ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తామన్నారు. అనంతరం మండల మాలమహానాడు మహిళా అధ్యక్షురాలిగా ఎంపికైన మేకల లూర్దుమేరీకి నియామక పత్రం అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఉపాధ్యక్షుడు కొండ్రు విజయ్, వినుకొండ నియోజవర్గ అధ్యక్షుడు కీర్తిపాటి వెంకటేశ్వర్లు, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు కొమ్మతోటి సుధాకర్, వినుకొండ పట్టణ అధ్యక్షుడు రాయని చిన్న, డి.నాగార్జున, బి.రాజేష్, ఎం.సుధాకర్, అఖిల్, ప్రకాష్, బాబు, డి.కరుణ పాల్గొన్నారు.


మేరీకి నియామక పత్రం అందిస్తున్న జాన్‌పాల్